క్లుప్తంగా

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి



పోలీస్ స్టేషన్ సందర్శించిన డీఎస్పీ రామారావు

గోపాలపురం: నియోజకవర్గంలో రాబోవు సార్వత్రిక ఎన్నికలు సజావుగా సాగేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కొవ్వూరు డీఎస్పీ కేసీహెచ్ రామారావు కోరారు. గోపాలపురం పోలీస్ స్టేషన్‌ను బుధవారం ఆయన సందర్శించి రికార్డులు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలింగ్ బూత్‌ల వివరాలు సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాల్లోలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీలు ఎటువంటి గొడవలు లేకుండా ఎన్నికలు జరిగే విదంగా పోలీసులకు సహకరించాలని సూచించారు. ఆయన వెంట గోపాలపురం ఎస్సై సతీష్‌కుమార్ సిబ్బంది ఉన్నారు.

మెగా లోక్ అదాలత్ 16వ తేదీకి మార్పు

కొవ్వూరు: మార్చి తొమ్మిదో తేదీన కొవ్వూరులో నిర్వహించనున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను 16వ తేదీకి మార్పు చేసినట్టు జిల్లా తొమ్మిదో అదనపు జడ్జి ఎన్.శ్రీనివాసరావు తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో రాజీ మార్గం ద్వారా కక్షిదారులు కేసు పరిష్కరించుకోవాలని బుధవారం ఆయన కోరారు.

నూతన వంగడాలు, సేంద్రియ వ్యవసాయంపై అవగాహన

నల్లజర్ల: పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయంతో భూ స్వభావాన్ని కాపాడి, నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చునని వీడియోల ద్వారా వెంకట్రామన్నగూడెం వైఎస్సార్ ఉద్యాన కళాశాల, వైఎస్సార్ యూనివర్సిటీ విద్యార్థులు రైతులకు అవగాహన కలిగించారు. 37వ జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా ప్రకాశరావుపాలెం రైతు భరోసా కేంద్రం వద్ద బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సేంద్రియ వ్యవసాయం, నూతన వంగడాలు, ప్రభుత్వ పథకాలు తదితర అంశాలపై రైతులకు వివరించారు. కార్యక్రమంలో వి.దీప్తి(అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ విభాగం శాస్త్రవేత్త) గ్రామీణ పని అనుభవం కార్యక్రమంలో డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన కళాశాల, పార్వతీపురం విద్యార్థులు, రైతు భరోసా కేంద్రం సిబ్బంది కె.సుబ్రహ్మణ్యం, పూర్ణిమ, డి.నరేష్, డి.మధుబాబు, రైతులు పాల్గొన్నారు.

నేడు వలంటీర్లకు వందనం

దేవరపల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించనున్నట్టు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కూచిపూడి సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి, రాష్ట్ర హోం శాఖ మంత్రి తానేటి వనిత ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్టు ఆయన చెప్పారు.

రైతులకు ఖాతాల్లో రైతు భరోసా, సున్నా వడ్డీ జమ

ఉండ్రాజవరం: మండలంలోని వైఎస్సార్ రైతు భరోసా (పీఎం కిసాన్) మూడో విడత సొమ్మును రైతుల బ్యాంక్ ఖాతాల్లో బుధవారం సీఎం జగన్ మోహన్‌రెడ్డి బటన్ నొక్కి జమ చేసినట్టు మండల వ్యవసాయాధికారి విశ్వాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రైతు భరోసా కౌలు రైతులకు మూడో దఫాగా 489 రైతులకు గాను రూ.9.78 లక్షలు జమ చేశారన్నారు. సున్నా వడ్డీ కింద ఖరీఫ్ 2022 పంటకు 1393 రైతులు గాను, రూ.24.51 లక్షలు, సున్నా వడ్డీ కింద రబీ 2023-24 పంటకు గాను 672 రైతులకు గాను రూ.11.14 లక్షలు జమ చేశారన్నారు. పీఎం కిసాన్ కింద 5103 మంది రైతులకు రూ.1.02 కోట్లు బ్యాంక్ ఖాతాల్లో జయ చేసినట్టు తెలిపారు.

3న మాలల సింహగర్జన

గోపాలపురం: మార్చి 3వ తేదీన బాపట్లలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నిర్వహించే మాలల సింహగర్జనకు మాలలు భారీగా తరలిరావాలని మాల మహాసభ జాతీయ వర్కింగ్ అధ్యక్షుడు బొంతా శ్యామ్‌రవిప్రకాష్ పిలుపు నిచ్చారు. వేళ్ల చింతలగూడెంలో బుధవారం పీవీరావు మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దొడ్డి వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.

పోలింగ్ కేంద్రాల్లో సదుపాయాల కల్పనకు చర్యలు

- కలెక్టర్ మాధవీలత
- గత ఎన్నికల్లో సగటు ఓటింగ్ కంటే తక్కువ నమోదైన కేంద్రాలపై ప్రత్యేక దృష్టి
- పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



నిడదవోలు మోడరన్ రూఫ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ కె. మాధవీలత

కొవ్వూరు: పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కె.మాధవీలత ఆదేశించారు. పట్టణ పరిధిలో 82, 83, 86, 89 పోలింగ్ కేంద్రాలను అధికారులతో ఆమె బుధవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా గత ఎన్నికల్లో తక్కువ శాతం పోలింగ్ నమోదైన కేంద్రాల్లో పోలింగ్ శాతం పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. స్థానిక సంస్కృత పాఠశాల, జెడ్పీ బాలికోన్నత పాఠశాలల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, పలు సూచనలు చేశారు. నియోజకవర్గంలో 2019లో 86.41 శాతం పోలింగ్ నమోదైందన్నారు. నియోజకవర్గ సగటు పోలింగ్ కంటే తక్కువ శాతం పోలింగ్ నమోదైన కేంద్రాల వివరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. గత ఎన్నికల్లో ఓటింగ్ శాతం తగ్గిన కేంద్రాల్లో ప్రత్యేక కార్యక్రమాల ద్వారా ఓటర్లల్లో అవగాహన కల్పించి పోలింగ్ శాతం పెంపునకు కృషి చేయాలని సూచించారు. రాజకీయ పార్టీ నాయకులతో సమీక్షించి ఓటర్లలో అవగాహన పెంచాలన్నారు. గత స్వారత్రిక ఎన్నికల్లో నియోజకవర్గ సగటు ఓటింగ్ శాతం కంటే తక్కువగా పోలింగ్ నమోదైన కేంద్రాల బీఎల్‌వోలతో కలెక్టర్ సమీక్షించారు. ఆర్వో, ఈఆర్వో, సెక్టరల్ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితులను కలెక్టర్ పరిశీలించారు. పలువురు ఓటర్లను కలెక్టర్ ముఖాముఖి సంభాషణ చేశారు. నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీవాస్తవ, తహసీల్దార్ కె.మస్తాన్, మునిసిపల్ కమిషనర్ బి.శ్రీకాంత్, బీఎల్‌వోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఓటింగ్ శాతం పెరిగేలా చూసే బాధ్యత బీఎల్వోలదే

నిడదవోలు: నియోజకవర్గ స్థాయిలో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. పట్టణంలోని మోడరన్ రూఫ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, 8, 9 వార్డు సచివాలయాల పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాలను ఆర్వోతో కలిసి ఆమె బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ నిడదవోలు నియోజకవర్గంలో 2019 ఎన్నికల్లో 85.02 శాతం ఓటింగ్ నమోదైందన్నారు. నియోజకవర్గ సగటు కంటే తక్కువ పోలింగ్ జరిగిన పీఎస్‌ల వారీగా వివరాలు మీకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆ మేరకు గత ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గం పరిధిలోని పీఎస్‌ల్లో ఓటింగ్ శాతం తక్కువగా ఉన్న పోలింగ్ కేంద్రాల బీఎల్‌వోలతో కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సమీక్ష నిర్వహించారు. ఓటర్లను చైతన్య పరచి, ఈవీఎంలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆర్‌వీ రమణానాయక్, తహసీల్దార్ నాగభూషణం, పట్టణ ప్రణాళిక అధికారి సుజాత, బీఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌ను కలిసిన తలారి



భీమవరంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డితో కరచాలనం చేస్తున్న ఎమ్మెల్యే తలారి

కొవ్వూరు: భీమవరంలో వైఎస్సార్ సీపీ నేత గుణ్ణం నాగబాబు కుమారుడు మణికంఠ వెంకట సుబ్బారావు (సుభాష్), విజయదీప్తి వివాహానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు మర్యాద పూర్వకంగా కలిశారు. హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు.

సమన్వయంతో పనిచేద్దాం

- ఎమ్మెల్యే తలారి వెంకట్రావు
- కొవ్వూరులో అధికారులతో సమీక్షా సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలారి

కొవ్వూరు: అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందించి న్యాయం చేద్దామని ఎమ్మెల్యే, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి తలారి వెంకట్రావు పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం అధికారులతో మండలంలో అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అధికార యంత్రాంగమంతా సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేయడంపై శ్రద్ధ వహించాలని సూచించారు. చిడిపి గ్రామాల్లో గోదావరి లంక భూములకు పట్టాలిచ్చారని పోజిషన్ చూపించాల్సి ఉందన్నారు. కుమారదేవంలోను లంకభూములు రైతులకు పట్టాలివ్వాలన్నారు. అధికారులు ప్రభుత్వం తమ వంతు సహకారం అందించాలని కోరారు. వైఎస్ ఎంపీపీ వీరమళ్ల నారాయుడు, ఎంపీడీవో కె.సుశీల, తహసీల్దార్ కె.మస్తాన్, మాజీ ఏఎంసీ చైర్మన్ బండి పట్టాభిరామారావు, విద్యుత్ శాఖ ఏడీఈ పి.అచ్యుతాచారి, దొమ్మేరు పీహెచ్‌సీ వైద్యాధికారి ఎస్.ధర్మరాజు, పశివేదలమాజీ సొసైటీ అధ్యక్షుడు రామకృష్ణ, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటా సంక్షేమ వెలుగులు

- ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు
- మునిపల్లిలో గడప గడపకూ మన ప్రభుత్వం



మునిపల్లిలో లబ్ధిదారులకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు, పార్టీ శ్రేణులు

నిడదవోలు రూరల్: పేదింట్లో వెలుగులు నింపి వారికి ఆర్థిక భరోసా కల్పించేందుకే సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. మునిపల్లి గ్రామంలో జేసీఎస్ మండల కన్వీనర్ వెలగన పోలయ్య, సర్పంచ్ వెలగన నరేష్, ఎంపీటీసీ సభ్యుడు కొర్లపాటి మోహన్ ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు 57 నెలలుగా అందిన సంక్షేమ పథకాలను వివరిస్తూ బుక్‌లెట్‌లను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు ప్రజాసంకల్ప పాదయాత్రలో ఇచ్చిన హామీలు మేనిఫెస్టోలో పెట్టిన హామీలతో పాటు ఇవ్వని హామీలను సైతం అమలు చేసి ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి వైఎస్సార్ సీపీ సంక్షేమ పాలనకు అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మన్యం సూర్యనారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకులు నామాల బాబి, కొమ్మన హరీష్, వెలగన రాజు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు కార్పొరేట్ వైద్యం

- మున్సిపల్ చైర్మన్ ఆదినారాయణ
- పట్టణంలో జగనన్న ఆరోగ్య సురక్ష



శిబిరాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఆదినారాయణ

నిడదవోలు: ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందుతోందని మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ అన్నారు. పట్టణంలోని బస్టాండ్ సెంటర్ సచివాలయంలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష 02 క్యాంపును ఆయన ప్రారంభించారు. శిబిరంలో అందుతున్న వైద్య పరీక్షలను ఆయన పరిశీలించారు. అవసరమైన వారికి చితంగా మందుల కిట్లను పంపిణీ చేశారు. ఎన్టీఆర్ కాలనీ వైఎస్సార్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి ప్రసన్నకుమార్ నేతృత్వంలో వివిధ విభాగాల్లో 366 మందికి వైద్య పరీక్షలు చేశారు. వైఎస్సార్ సీపీ జిల్లా వైద్య విభాగం అధ్యక్షురాలు డాక్టర్ అనసూరిపద్మలత, కౌన్సిలర్లు చిలకల శారదాదేవి, ఎండీ షకీరాబేగం, మున్సిపల్, సచివాలయ ఉద్యోగులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ రూ.25 లక్షల వరకు వైద్య సేవలు

నిడదవోలు: ప్రజలకు ఆరోగ్య భరోసా కల్పిస్తూ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ.25 లక్షల వరకూ వైద్య సేవలు పొందే అవకాశం కల్పించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేయాలని వైఎస్సార్ సీపీ జిల్లా వైద్య విభాగం అధ్యక్షురాలు డాక్టర్ అనుసూరి పద్మలత అన్నారు. బుధవారం నిడదవోలులో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆమె పరిశీలించారు. అనుసూరి పద్మలత మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆరోగ్యానికి, సంక్షేమానికి పాటు పడుతున్న నిడదవోలు ఎమ్మెల్యే జి. శ్రీనివాసనాయుడు స్థానిక 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రి స్థాయి పెంచడానికి చేసిన కృషి అభినందనీయమన్నారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి వచ్చిన రోగులకు పద్మలత వైద్య పరీక్షలు చేశారు. కొవ్వూరు డివిజన్ డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో జె.సంధ్య, కౌన్సిలర్లు ఎం.నాగమణి, ఎండీ షకీరాబేగం, సీహెచ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు శిక్షణ

చాగల్లు: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎస్.బుజ్జి అధ్యక్షుతన ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు మైక్రో స్మాల్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ సర్వేపై ట్రైనింగ్ ప్రోగ్రాం బుధవారం నిర్వహించారు. మండలంలో ఉన్న వివిధ ఫ్యాక్టరీలను, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు సందర్శించి వాటి వివరాలను యాప్లో పొందుపరిచి సంబంధిత ఫ్యాక్టరీలకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఏ విధమైన రాయితీలు రావడానికి, వారి ఫ్యాక్టరీలో పని చేస్తున్న ఉద్యోగస్తులకు ఎటువంటి నైపుణ్యాలు ఉండాలో తెలుసుకుని ఆ ఫ్యాక్టరీ దగ్గరలో ఉన్న ప్రజలకు ఆ నైపుణ్యాలు నేర్పించి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఎంపీడీఓ యస్.బుజ్జి ప్రోగ్రాంలో తెలియచేశారు.

మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

నిడదవోలు రూరల్: కంసాలిపాలెం గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న చిడిపి గాంధీని అరెస్టు చేసి, ఏడు బీర్లు స్వాధీనం చేసుకున్నట్టు సమిశ్రగూడెం ఎస్సై ఎస్ఎన్‌వీవీ రమేష్ బుధవారం తెలిపారు.

కొవ్వూరు పట్టణంలో...

కొవ్వూరు: పట్టణంలో గ్యాస్ కంపెనీ వీధిలో గార్పున యేసురాజు అక్రమంగా మద్యం విక్రయించడడంతో అరెస్టు చేసి, ఐదు బీరు బాటిల్స్ స్వాధీనం చేసుకొని, కోర్టులో హాజరు పరచినట్టు పట్టణ సీఐ వి.జగదీశ్వర రావు తెలిపారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



ప్రక్కిలంక పాఠశాలలో సైన్స్ దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

గోపాలపురం: డాక్టర్ సీవీ రామన్‌ను నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ తాళ్లూరి ఉమాదేవి అన్నారు. స్థానిక గురుకుల పాఠశాలలో బుధవారం సీవీ రామన్ జయంతి సందర్భంగా జాతీయ సైన్స్ డే నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సైన్స్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. సీఆర్‌పీ కొయ్య నాగరాజు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తాళ్లపూడి: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో బుధవారం సైన్స్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రక్కిలంక మండల పరిషత్ ప్రత్యేక ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వివిధ రకాల సైన్స్ ప్రాజెక్టులు విద్యార్థులు ప్రదర్శించారు. అదేవిధంగా బల్లిపాడులోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు పలు ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ప్రధానోపాధ్యాయుడు డీవీకే రాజు, ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి, వరలక్ష్మి పాల్గొన్నారు.

కొవ్వూరు: మండలంలోను, పట్టణ వ్యాప్తంగా సైన్స్ దినోత్సవాన్ని పాఠశాలలు, కళాశాలల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పలు పదర్శనలు చేశారు

నల్లజర్ల: జాతీయ సైన్సు దినోత్సవాన్ని నల్లజర్ల జెడ్పీ హైస్కూల్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రూపొందించిన సైన్సు ఎగ్జిబిషన్‌ను పేరెంట్స్ కమిటీ చైర్మన్ సీరుకొండ జయకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వక్తృత్వ, రంగవల్లుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. హెచ్ఎం కోమలి చిత్ర, సెయింట్‌జోసెఫ్ స్కూలులో ఎంఈఓలు వై.సత్యనారాయణ, ఎం.భగవతిలు హాజరై విద్యార్థుల నమూనాలు తిలకించారు.

అర్హులకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందించాలి

కొవ్వూరు డీఎల్‌డీఓ శాంతమణి

నిడదవోలు రూరల్: ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందించేలా సచివాలయ సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని కొవ్వూరు డీఎల్‌డీఓ వి.శాంతమణి సూచించారు. సమిశ్రగూడెం సచివాలయంలోని ఆధార్ నమోదు కేంద్రాన్ని బుధవారం ఆమె పరిశీలించారు. ఎంపీడీఓ జేఏ ఝాన్సీ, పంచాయతీ కార్యదర్శి ప్రకాశరావు, సిబ్బంది పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ సేవలు మరింత విస్తృతం

కొవ్వూరు: రానున్న రోజుల్లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేసేందుకు సభ్యులంతా సేవాభావంతో ముందుకు రావాలని లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ గట్టిం మాణిక్యాలరావు పేర్కొన్నారు. దొమ్మేరులో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి .15వేలు, ఫ్రీజ్ బహూకరించారు. 25 మంది గర్భిణులకు కోడి గుడ్లు, ఇతర పౌష్టికాహారం అందజేశారు. పేద మహిళలకు చీరలు అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు కలగర వెంకట్రావు, జిల్లా గవర్నర్ మాణిక్యాలరావు, మాజీ గవర్నర్ కొత్తపల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఐక్యంగా ముందుకు వెళదాం



వేలివెన్నులో విలియమ్స్ హో చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న టైలర్లు

పెరవలి: టైలర్లందరూ ఐక్యంగా ఉన్నప్పుడే వృత్తి ముందుకు వెళుతుందని పోటీతత్వం వల్ల అందరూ నష్టపోవాల్సి ఉంటుందని విజేత టైలర్స్ యూనియన్ ఏకగ్రీవంగా తీర్మానించింది. పెరవలి, కానూరులో టైలర్స్‌డే సందర్భంగా టైలర్స్ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం సమావేశం నిర్వహించి, కేక్ కట్ చేసి గ్రామంలో ర్యాలీ చేశారు. టైలర్స్ పితామహుడు విలియమ్ హో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కానూరు, నడిపల్లి, మునిపల్లి, కోరుపల్లి, పెండ్యాల, పెరవలి, కొత్తపల్లి, నల్లాకుల వారిపాలెం గ్రామాలకు చెందిన టైలర్స్ పాల్గొన్నారు.

తాళ్లపూడి: మండలం టైలర్ల సంఘం ఆధ్వర్యంలో బుధవారం టైలర్స్ డే ఘనంగా నిర్వహించారు. స్థానిక మదనగోపాలస్వామి ఆలయం వద్ద జరిగిన కార్యక్రమంలో కుట్టు మిషన్ సృష్టికర్త విలియం హో చిత్రపటానికి మండల టైలర్ల సంఘం అధ్యక్షుడు వంబోలు పోసిబాబు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టైలర్ల సంఘం సభ్యులు కొక్కిరాల గాంధీ, పోతుల గాంధీ, మండలంలోని పలు గ్రామాల టైలర్లు పాల్గొన్నారు.

ఉండ్రాజవరం: వేలివెన్ను గ్రామంలో ఈశ్వరల్లా టైలర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం టైలర్స్ డేను ఘనంగా నిర్వహించారు. విలియం హో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

నల్లజర్ల: అనంతపల్లిలో టైలర్స్‌డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ దర్జీ కళాకారుడు వంటిద్దు మెహర్‌బాబా విలయమ్స్‌హో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యువటైలర్ మీసాల అప్పారావును సంఘ గౌరవ అధ్యక్షుడి నియమించారు. ఆయనను తాళ్లూరి సత్యనారాయణ శాలువాతో, పూలమాలలతో సత్కరించారు.

చాగల్లు: స్థానిక పొట్టి శ్రీరాములు టైలర్స సంఘం ఆధ్వర్యంలో చాగల్లులో బుధవారం టైలర్స్ డే ఘనంగా చేశారు. సంఘం అధ్యక్షుడు మడెల్లి సుబ్బారావు దొంగ రాజారావుల ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి, విలియమ్స్ హో చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT TANUKU: W.G.Dt

IP No.5/2024

Between

Karri (Ruthala) Lakshmi Durga, W/o Ruthala Durga Prasad, aged 31 Years, Proprietor, carrying in the business in the name and style of Lakshmi Industries, resident of 4th Floor, B-Block, Pavan Gardens, Road No.3, Pallamraju Nagar, Kakinada

Petitioner/పిటీషనరు

AND

1) **Bandaru Jogayya, S/o Sitaramayya,** aged 72 years, Proprietor, Sri Srinivasa Rice Mill, NH Road, Malleswaram, Peravali Mandal, East Godavadi District-534330.

2) **Kumpatla Venkata Satya Naga Subrahmanyeswara Rao, S/o Gangachalam,** aged 44 years, D.No.29-5-32, Near Vidya Vikash College, Matham Street, Mandapeta, Konaseema District

Respondents/ప్రతివాదులు

పిటీషనరు తరపున వేయించిన ప్రకటన

పై నెంబరు దావాలో అనగా IP 5/2024లో 1వ ప్రతివాది వ్యాపారములో పిటీషనర్‌కు రూ.1,41,50,161/- బాకీపడి ఉన్నారు. సదరు బాకీ తీర్చకుండా 1వ ప్రతివాది బండారు జోగయ్య 2వ ప్రతివాది అయిన కుంపట్ల వెంకట సత్య నాగసుబ్రహ్మణ్యేశ్వరరావు అనువారితో కలిసి కుమ్మక్కై వారి తాలూకు ఆస్తులను అమ్మివేసినట్లుగా వ్రాసిన డాక్యుమెంట్ నెం.7014/ 27-7-2023ను రద్దుపరచమనీ, చెల్లనదిగా డిక్లేర్ చేయమని, బాకీపడినట్లై పై నెంబరు దావా దాఖలు చేసి ఉన్నారు. కావున శ్రీకోర్టు వారు 1వ ప్రతివాదికి ఇతర బాకీదారులు యెవరైనా ఉన్నచో వారికి పేపరు ప్రకటన నోటీసు ద్వారా దావా దాఖలు చేసిన విషయమును మరియు వారికి కల బాకీల నిమిత్తం తగిన చర్యలు చేపట్టుకొనే నిమిత్తం తెలియపరచమని ఆర్డరు వేసినారు.

పై నెంబరు దావా వాయిదా తేది:21-03-2024 అయి ఉన్నది.

తాబట్టి వారి వద్ద నుండి బాకీలు రాబట్టుకోవలసిన వారు ఎవరైనా ఆ తారీకున ఉదయం 10.00 గంటలకు పై నెంబరు కోర్టులో స్వయముగా కాని, న్యాయవాది గారి ద్వారా గాని హాజరయి మీ అభ్యర్థనలు, అభ్యంతరములు తెలియపరచుకొనవలెను అని ఇందుమూలముగా యావన్మంది ప్రజలకూ తెలియజేయడమైనది.

వేదుల వెంకటేష్, అడ్వకేట్, తణుకు-534211, సెల్: 9848165974

తణుకు 22-02-2024

ది.జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి., ప.గో.జిల్లా ఏలూరు

బ్రాంచి: తాడేపల్లిగూడెం బజారు, తణుకు రోడ్డు-534102

బహిరంగ వేలం ప్రకటన

పశ్చిమ గోదావరి జిల్లా,తాడేపల్లిగూడెం మండలం, తాడేపల్లిగూడెం గ్రామములో గల డి.సి.సి బ్యాంకు బ్రాంచి తాడేపల్లిగూడెం బజారు ఆఫీసునందు ఈ దిగువ తెలిపిన బకాయి బాకీదారులు సదరు బ్యాంకులోని లోను తీసుకుని తిరిగి చెల్లించకపోవుట వలన వీరు బ్యాంక్‌కు తనఖా పెట్టబడిన స్థిరాస్తులను ఈదిగువ తెల్పిన తేదిలలో డిప్యూటి రిజిస్ట్రార్/ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ,జిల్లా సహకార కేంద్ర బ్యాంకు,ఏలూరు వారి ఉత్తర్వుల ప్రకారము ది.06.03.2024వ తేది బుధవారం ది.07.03.2024వ తేది గురువారం రోజున జిల్లా సహకార కేంద్ర బ్యాంకు, ఏలూరు మేనేజర్ డి.సి.సి బ్యాంకు/సేల్ ఆఫీసర్ వారిచే డి.సి.సి. బ్యాంకు బ్రాంచి. తాడేపల్లిగూడెం బజారు ఆఫీసు భవనము నందు ఈ దిగువ తేదిలలో బహిరంగముగా వేలము వేయబడును. కావున ఆసక్తి గల వారు వేలము పాటలో పాల్గొనవచ్చును.

వ.నెం.	ఐ.పి.నెం.	బకాయి బాకీదారు పేరు	ఆస్తి ఉన్న గ్రామం	సర్వే నెం.	విస్తీర్ణం (యం.నెం)	సరిహద్దులు	చెల్లింపవలసిన మొత్తం రూపాయలు	వేలం వేయు తేది, సమయం, స్థలము
1.	509/ 22-23	దింటాడ సుందరరావు S/o శ్రీనివాసరావు	పెంటపాడు గ్రామం పెంటపాడు మండలం	RCC building in R.S.No.47/12 with Door No.12-25/2 & 12-52/3	676.80 Sq.Yds	కలవు	రూ.3,50,268/- (+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.06-03-2024 ఉ.10.30లకు, తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
2.	71/22-23 70/22-23	షేక్ బాజీ S/o మీరా సాహెబ్	పోదవరం తూర్పు గ్రామం నల్లజర్ల మండలం	Tailed House & Site in R.S.No.218 with Door No.2-106	104 Sq.Yds	కలవు	రూ.2,45,710/- (+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.06-03-2024 ఉ.11.30లకు, తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
3.	84/22-23 85/22-23 86/22-23 87/22-23 88/22-23	కులపె వెంకట గంగా శ్రీదేవి W/o వెంకటరత్నం	పైడిపాక గ్రామం పోలవరం మండలం	RCC building in R.S.No.635/4A with Door No.9-14	239 Sq.Yds	కలవు	రూ.15,47,804/- (+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.06-03-2024 మ.12.30లకు, తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
4.	06/23-24 237/19-20 335/19-20	కొమ్మర మంగయ్య S/o నాగేశ్వరరావు	పోతవరం గ్రామం నల్లజర్ల మండలం	RCC building in R.S.No.278	252 Sq.Yds	కలవు	రూ.8,87,012/- (+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.06-03-2024 మ.01.30లకు, తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
5.	07/23-24	కొత్తపల్లి రవికిషోర్ S/o భీమరావు	ప్రకాశరావు పాలెం గ్రామం నల్లజర్ల మండలం	Rekula Shed in R.S.No.243/5 with D.No.2-117	242 Sq.Yds	కలవు	రూ.4,05,517/- (+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.06-03-2024 మ.02.30లకు, తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
6.	42/22-23 44/22-23 48/22-23	కోట లక్ష్మి W/o కొండలరావు	అనంతపల్లి గ్రామం నల్లజర్ల మండలం	R.S.No.736 R.S.No.737/1 Total	Ac. 0.50 Ac. 0.67 Ac.1.17cts	కలవు	రూ.11,54,577/- (+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.06-03-2024 మ.03.00లకు, తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
7.	85/21-22	తాడిగడప గంగ రాజు S/o వెంకటరావు	చినవెల్లిమిల్లి గ్రామం నల్లజర్ల మండలం	RCC Residential Building in D.No.8-102	242 Sq.Yds	కలవు	రూ.1,80,529/- (+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.06-03-2024 మ.03.30లకు, తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
8.	187/ 21-22	తోంటా భవలక్ష్మి W/o శ్రీనివాస్	అయ్యన్నపాలెం గ్రామం నల్లజర్ల మండలం	Open Site in R.S.No.323-3B	145 Sq.Yds	కలవు	రూ.4,99,906/- (+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.06-03-2024 సా.04.00లకు, తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
9.	58/21-22 47/21-22	మాదాసు నరసింహామూర్తి S/o సీతారాములు	తాడేపల్లిగూడెం గ్రామం తాడేపల్లిగూడెంమండలం	Open Residental Plot in R.S.No.362/3	150 Sq.Yds	కలవు	రూ.9,70,322/- (+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.06-03-2024 సా.04.30లకు, తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
10.	203/ 21-22	లోయ గంగా భవాని W/o హనుమంతరావు	కొమ్ముగూడెం గ్రామం ద్వారకాతిరుమల మండలం	Open Plot No.25 in R.S.No.64/2A	146.35 Sq.Yds	కలవు	రూ.5,25,065/- (+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.07-03-2024 ఉ.10.30లకు, తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
11.	56/21-22 57/21-22	మన్నెంరెడ్డి వీరాస్వామి S/o సత్యనారాయణ	గుండెపల్లి గ్రామం నల్లజర్ల మండలం	RCC Building in R.S.No.117/7A	243 Sq.Yds	కలవు	రూ.8,48,558/- (+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.07-03-2024 ఉ.11.30లకు, తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
12.	33/23-24 32/23-24	గుండుమోగు గంగాధరరావు S/o సూర్యనారాయణ	కొమ్ముగూడెం గ్రామం ద్వారకాతిరుమల మండలం	Open Plot No. 16 in R.S.No.64/2A	143.34 Sq.Yds	కలవు	రూ.9,76,597/- (+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.07-03-2024 మ.12.30లకు, తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
13.	443/22-23 442/22-23	మాదాసు ధనలక్ష్మి W/o నరసింహామూర్తి	కొండ్రుప్రోలు గ్రామం తాడేపల్లిగూడెం మండలం	ACC Roofed Shed in R.S.No.362/3,	150 Sq.Yds	కలవు	రూ.6,71,397/- (+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.07-03-2024 మ.01.30లకు, తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
14.	155/22-23 154/22-23	కంకిపాటి వెంకటేశ్వరరావు S/o రామారావు	ఉండ్రాజవరం గ్రామం ఉండ్రాజవరం మండలం	ACC Roofed House in R.S.No.267	141 Sq.Yds	కలవు	రూ.10,05,595/- (+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.07-03-2024 మ.03.00లకు, తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు
15.	168/ 22-23	ఆది మణికంఠ S/o లక్ష్మీనారాయణ	అవపాడు గ్రామం నల్లజర్ల మండలం	223/2	145.20 Sq.Yds	కలవు	రూ.3,37,932/- (+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.07-03-2024 సా.04.00లకు, తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్ నందు

షరతులు : 1.వేలములో పాల్గొనదలచిన వారు వేలము వేయు అధికారి వద్ద రూ.10,000/-లు దరావత్తు ముందుగా చెల్లించి పాటలో పాల్గొనవలెను. 2. వేలము పాట అయిన వెంటనే హెచ్చు పాటదారుకు వేలము ఖరారు చేయబడును.సదరు సొమ్ములో 15 శాతం పాట పూర్తి అయిన వెంటనే చెల్లించవలెను. 3. మిగిలిన సొమ్ము వేలము జరిగిన తేది నుండి 15 రోజులలో పూర్తిగా చెల్లించవలెను. 4. సి.డి.ఆర్/ ఓ.యస్.డి. డి.సి.సి. బ్యాంకు ఏలూరు వారి నుండి క్రయ దస్తావేజులు సొంత ఖర్చులపై రిజిష్టరు చేయించుకొనవలెను. 5.వేలము పాట ఏ కారణము చూపకనే రద్దు పరుచుటకుగాని వాయిదా వేయుటకుగాని సేల్ ఆఫీసర్ వారికి సర్వహక్కులు ఉన్నవి. 6.వేలమునకు సంబంధించిన వివరములు సేల్ ఆఫీసర్ ద్వారా గాని,మేనేజర్ తాడేపల్లిగూడెం బజారు బ్రాంచ్, డి.సి.సి. బ్యాంకు వారి ద్వారా గాని తెలుసుకొనవచ్చును. 7.పాటదారులు ఎవరు హాజరుకాని యెడల సదరు వేలము వేయు ఆస్తులు బ్యాంకుకు దాఖలు చేయబడును. 8.బాకీదారులు తనఖా పెట్టబడిన పై స్థిరాస్తిపై సంఘమునకు గానీ మరేయితర బకాయిలున్ననూ గాని సదరు బకాయి పాట సొమ్ము నుండి వసూలు చేయబడును.

సం/- నరెడ్డి శ్రీనివాస్

సేల్ ఆఫీసర్/బ్రాంచ్ మేనేజర్, జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లి. ఏలూరు., తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్. సెల్:9704678827

స్థలం: తాడేపల్లిగూడెం

ది.28.02.2024